క్లుప్తంగా

'రాహుల్‌పై వేటు అప్రజాస్వామికం'

నిర్మల్: కాంగ్రెస్ ఎంపీ రాహుల్‌గాంధీపై అనర్హత వేటు వేయడం అప్రజాస్వామికమని డీసీసీ అధ్యక్షుడు డి.ముత్యంరెడ్డి పేర్కొన్నారు. రాహుల్‌గాంధీ పార్లమెంట్ సభ్యత్వంపై అనర్హత వేటు వేయడం కేంద్ర దురహంకారానికి ప్రతీకగా ఆయన ఓ ప్రకటనలో తెలిపారు. పార్లమెంట్ వ్యవస్థను తమ కక్ష సాధింపు చర్యల కోసం మోడీ ప్రభుత్వం వినియోగించుకోవడం దారుణమన్నారు.

కాలనీవాసుల నీటి గోస



బోరు వద్ద నీటి కోసం నిరీక్షిస్తున్న మహిళలు

లోకేశ్వరం: మండల కేంద్రంలోని డబుల్‌బెడ్ రూం కాలనీవాసులు తాగునీటి కోసం తండ్లాడుతున్నారు. పైపులైన్ లీకేజీల కారణంగా కాలనీకి 15రోజులుగా భగీరథ నీరు సరఫరా కావడం లేదు. దీంతో కాలనీవాసులు సమీపంలోని చేన్ల నుంచి నీటిని తెచ్చుకుంటూ అవసరాలు తీర్చుకుంటున్నారు. అధికారులు సమస్య పరిష్కరించాలని వేడుకుంటున్నారు.

ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ

భైంసాటౌన్: పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్‌లో డీఎం అమృత ఆధ్వర్యంలో శుక్రవారం కండక్టర్లు, డ్రైవర్లకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందజేశారు. ఉష్ణోగ్రతలు పెరుగుతున్నందున వడదెబ్బ బారిన పడకుండా ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందించినట్లు డీఎం పేర్కొన్నారు. గ్రాండ్ హెల్త్ చాలెంజ్ ప్రోగ్రాంలో భాగంగా డిపోలో ఇద్దరు హెల్త్ వలంటీర్లను నియమించినట్లు తెలిపారు. ఎస్‌టీఐ సరియా, సిబ్బంది ఉన్నారు.

వాహనాలు తనిఖీ

కుంటాల: మండలంలోని అర్లి(కే) క్రాస్ రోడ్డు వద్ద జాతీయ రహదారిపై ఎస్సై సాయికిరణ్ ఆధ్వర్యంలో పోలీసులు వాహనాలు తనిఖీ చేశారు. సరైన పత్రాలు లేని వారు జరిమానాలు చెల్లించేలా చర్యలు తీసుకున్నారు. వారి వెంట పోలీస్ సిబ్బంది ఉన్నారు.

రేపు వీల్‌చైర్లు పంపిణీ

నిర్మల్‌టౌన్: నిర్మల్‌శాఖ సాక్ష్యమ్ ఆధ్వర్యంలో అంగవైకల్యంతో బాధపడే వారికి వీల్‌చైర్లు, కృత్రిమ కాళ్లు (జైపూర్‌ఫుట్)లు ఉచితంగా అందిస్తున్నట్లు సాక్ష్యమ్ అధ్యక్షుడు కృష్ణంరాజు ఓ ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని ప్రియదర్శినినగర్ కాలనీ సాక్ష్యమ్ కార్యాలయంలో ఆదివారం ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు కొనసాగుతుందని తెలిపారు. దివ్యాంగులు 9441505728, 9010737460, 9849734051 నంబర్లకు ఫోన్ చేసి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు.

ముగిసిన వారసంత వేలం

ముధోల్: మండల కేంద్రంలోని పంచాయతీ ఆవరణలో శుక్రవారం వారసంత వేలంపాటను సర్పంచ్ రాజేందర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆరుగురు రూ.పదివేల చొప్పున ధారవత్తు చెల్లించి వేలంలో పాల్గొన్నారు. లాయక్ రూ.1,09,000(లక్ష తొమ్మిది వేల)కు దక్కించుకున్నారు. ఈవో పవన్‌కుమార్, ఉపసర్పంచ్ సంజు, అనూషగౌడ్, ప్రేమలత ఉన్నారు.

సర్కారు బడులు పరిశీలన

పెంబి: మండలంలోని షెట్‌పల్లి, జంగుగూడ, యాపలగూడ గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలలను శుక్రవారం మనఊరు– మనబడి ప్రత్యేకాధికారి సాయిబాబా పరిశీలించారు. ఈసందర్భంగా ఉపాధ్యాయులకు సూచనలు చేశారు. అనంతరం గ్రామాల్లోని నర్సరీలు పరిశీలించారు. ఎంపీడీవో సుధాకర్‌రెడ్డి ఉన్నారు.

సమ్మేళనానికి తరలిరావాలి

లక్ష్మణచాంద: మండల కేంద్రంలో ఈనెల 26న నిర్వహించే బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనానికి మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి హాజరవుతారని.. అన్ని గ్రామాల బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు వచ్చి కార్యక్రమం విజయవంతం చేయాలని ఆ పార్టీ మండల ఇన్‌చార్జి అల్లోల సురేందర్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని పలు గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులతో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ జిల్లా కార్యదర్శి అడ్వాల రమేశ్, జెడ్పీటీసీ రాజేశ్వర్, క్రిష్టారెడ్డి, ఎంపీటీసీ గణేశ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

వైభవంగా కుంకుమార్చన



కుంకుమార్చనలో పాల్గొన్న మహిళలు

భైంసారూరల్: మండలంలోని కామోల్ గ్రామ రామాలయంలో శుక్రవారం కుంకుమార్చన వైభవంగా నిర్వహించారు. అనంతరం దేవతామూర్తులకు మౌనస్వామి ఆధ్వర్యంలో సురేశ్ మహరాజ్ పూజలు చేశారు.

అంగన్‌వాడీకేంద్రం పరిశీలన

భైంసారూరల్: మండలంలోని లింగా గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రాన్ని సర్పంచ్ గణేశ్ పరిశీలించారు. కేంద్రంలో అందుతున్న పౌష్టికాహారం, పలు వివరాలు తెలుసుకున్నారు.

ఉత్తమ సేవలకు అవార్డులు

- వివిధ విభాగాల్లో పలు గ్రామపంచాయతీలు ఎంపిక
- మండల కేంద్రాల్లో సర్పంచ్‌లు, కార్యదర్శులకు సన్మానం
- ప్రశంసపత్రాలు అందజేత



ఖానాపూర్‌లో ప్రశంసపత్రం ఇస్తున్న ఎమ్మెల్యే రేఖానాయక్, అధికారులు



మామడ: గాయిద్‌పల్లి సర్పంచ్ రాందాస్‌కు సన్మానం



తానూరులో అవార్డులు అందిస్తున్న అధికారులు

సారంగాపూర్: ప్రజలకు ఉత్తమ సేవలు అందించి అభివృద్ధికి కృషి చేసిన గ్రామపంచాయతీలకు శుక్రవారం ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ మహిపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో వివిధ విభాగాల్లో అవార్డులు ప్రదానం చేశారు. కేంద్ర ప్రభుత్వం తొమ్మిది అంశాల్లో గ్రామాల అభివృద్ధి నివేదికలను ఆన్‌లైన్ ద్వారా పరిశీలించి అవార్డులు అందించినట్లు ఎంపీపీ పేర్కొన్నారు. మండలంలోని 32 పంచాయతీలకు గాను 19 పంచాయతీల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులకు అవార్డులు ప్రదానం చేసినట్లు ఎంపీపీ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రశంసపత్రాలు అందించి వారిని సత్కరించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ పత్తిరెడ్డి రాజేశ్వర్‌రెడ్డి, మండల ఉపాధ్యక్షులు రాధ, ప్రత్యేకాధికారి రమేష్, ఎంపీడీఓ సరోజ, ఎంపీఓ తిరుపతిరెడ్డి, ఏపీఓ లక్ష్మారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి ఉన్నారు.

తానూరు: మండల పరిషత్ కార్యాలయంలో మండలంలోని 31 పంచాయతీలకుగాను 18 పంచాయతీలకు జాతీయ పంచాయతీ అవార్డులు(ఎన్‌పీఏ) అందించినట్లు ఎంపీడీవో శ్రీనివాస్ తెలిపారు. సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులను శాలువా, ప్రశంసపత్రం అందించి సన్మానించారు. వైస్ ఎంపీపీ చంద్రకాంత్, తహసీల్దార్ వెంకటరమణ, ఆయా గ్రామాల సర్పంచ్‌లు తదితరులు ఉన్నారు.

కడెంలో మూడు పంచాయతీలు..

కడెం: పారిశుధ్యం, పచ్చదనం, నీటి నిర్వహణలో మండలంలోని నచ్చన్‌ఎల్లాపూర్, మహిళా స్నేహపూర్వక పంచాయతీగా లింగాపూర్, ఆరోగ్య విభాగంలో కొత్తమద్దిపడగ గ్రామ పంచాయతీలకు జాతీయ అవార్డులు దక్కాయి. ఎంపీడీవో కార్యాలయంలో సర్పంచ్‌లు బొడ్డు గంగన్న, ఆకుల బాలవ్వ, జడ రాజమణి, కార్యదర్శులు మనోజ్, మౌనిక, ఫిరోజ్‌లను ఎంపీపీ అలెగ్జాండర్, ఎంపీడీవో లింబాద్రి సన్మానించి ప్రశంస పత్రాలు అందజేశారు. జెడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీవో వెంకటేశ్ ఉన్నారు.

నర్సాపూర్(జి): మండలంలోని రెండు గ్రామపంచాయతీలు జిల్లాస్థాయిలో, నాలుగు పంచాయతీలు మండల స్థాయిలో జాతీయ ఉత్తమ పురస్కారాలకు ఎంపికయ్యాయి. మండల కేంద్రంలోని రైతువేదికలో ఎంపీపీ రేఖ ఆధ్వర్యంలో సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు, మల్టీపర్పస్ వర్కర్లను సన్మానించారు. గొల్లమాడ చైల్డ్ ఫ్రెండ్లీ, కుస్లీ క్లీన్ అండ్ గ్రీన్, తిమ్మాపూర్(జి) గుడ్ గవర్నెన్స్, రాంపూర్ స్వయం సమృద్ధి మౌలిక సదుపాయాల విభాగాల్లో పంచాయతీలకు ఉత్తమ పురస్కారాలు లభించాయి. వైస్ ఎంపీపీ మ్యాదరి లక్ష్మి, ఎంపీడీఓ వనజ, ఎంపీఓ శ్రీనివాస్‌గౌడ్, ఏపీఓ సుగుణ ఉన్నారు.

మామడ: మండలంలోని 27 పంచాయతీలకు గాను 14జీపీలకు అవార్డులు అందజేశారు. మెరుగైన జీవనోపాధి కల్పనలో మామడ, ఆరోగ్యం, నీటివసతి విభాగంలో కిషన్‌రావ్‌పేట్, చైల్డ్ ఫ్రెండ్లీ పంచాయతీగా పోతారం, పచ్చదనం పరిశుభ్రత, సామగ్రి సమకూర్చుకోవడం, మహిళా స్నేహపూర్వక, సామాజిక భద్రతలో గాయిద్‌పల్లి, సుపరిపాలనలో పొన్కల్ మొదటి స్థానంలో నిలిచాయి. శుక్రవారం మండల కేంద్రంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులను ఘనంగా సన్మానించారు. వైస్‌ఎంపీపీ ఏనుగు లింగారెడ్డి, ఎంపీడీవో రమేశ్, ఎంపీఓ గోవర్ధన్, జైసింగ్, ఈజీఎస్ ఏపీవో శివాజీ తదితరులు ఉన్నారు.

ముధోల్: స్థానిక మండల పరిషత్తు కార్యాలయంలో మండలంలోని తొమ్మిది గ్రామపంచాయతీలు అవార్డులకు ఎంపికవగా ఎంపీడీవో సురేశ్‌బాబు.. సర్పంచ్‌లు, కార్యదర్శులకు ప్రశంసపత్రాలను అందించి సన్మానించారు.

కుంటాల: స్థానిక మండల పరిషత్తు కార్యాలయంలో మండలంలోని 11 పంచాయతీలకు అవార్డులు అందజేశారు. ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పారిశుధ్య కార్మికులకు ప్రశంసాపత్రాలు అందజేశారు. ఎంపీపీ అప్క గజ్జారాం, ఎంపీడీవో దేవేందర్‌రెడ్డి, ఎంపీవో రహీం తదితరులు ఉన్నారు.

దస్తురాబాద్: మండలంలో 13 పంచాయతీలుండగా ఏడు గ్రామ పంచాయతీలకు అవార్డులకు వచ్చినట్లు ఎంపీపీ సింగరి కిషన్ తెలిపారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు, కార్యదర్శులు, పారిశుధ్య కార్మికులకు అవార్డులు ప్రదానం చేశారు. దస్తురాబాద్, పేర్కపల్లె, బుట్టాపూర్, మల్లాపూర్, బూత్కూర్, మున్యాల, గొడిసీర్యాల ఉత్తమ గ్రామపంచాయతీలుగా ఎంపికవడం సంతోషకరమని ఎంపీపీ అన్నారు. వైస్ ఎంపీపీ రాజునాయక్, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, ఎంపీవో అనిల్, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

లోకేశ్వరం: మండలంలోని 12 గ్రామాలు అవార్డులకు ఎంపికవగా.. ఆయా గ్రామాల సర్పంచ్‌లు, కార్యదర్శులను స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఎంపీడీవో సల్మాన్‌రాజ్ సన్మానించారు. హవర్గ, కిష్టాపూర్, సాథ్‌గాం, సేవాలాల్‌తండా, రాయపూర్‌కాండ్లీ, అర్లిగొడిసెర, అబ్దుల్లాపూర్, జోహర్‌పూర్, పంచగుడి, నగర్, బాగాపూర్, లోకేశ్వరం గ్రామాల సర్పంచ్‌లు, కార్యదర్శులకు ప్రశంసాపత్రాలు అందజేశారు. జెడ్పీ మాజీ చైర్మన్ లోలం శ్యాంసుందర్, పీఏసీఎస్ చైర్మన్ రత్నాకర్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

ఖానాపూర్: వివిధ విభాగాల్లో ఉత్తమ పంచాయతీలుగా ఎంపికైన మండలంలోని 11 గ్రామపంచాయతీల సర్పంచ్‌లకు ఎంపీడీవో కార్యాలయంలో ఎమ్మెల్యే రేఖానాయక్ ప్రశంసపత్రాలు అందించారు. గోడలపంపు, బావాపూర్(ఆర్), మస్కాపూర్, బీర్నంది, పాతతర్లపాడ్, బాదన్‌కుర్తి, రాజూరా, సత్తన్‌పల్లి, సుర్జాపూర్, బావాపూర్(కే), గోసంపల్లె గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులను సన్మానించారు. కార్యక్రమంలో మోహిద్, వాల్‌సింగ్, వెంకాగౌడ్, బాలె మల్లేశ్, పార్శపు శ్రీనివాస్, సురేందర్, తిరుపతిగౌడ్, మలయ్య, రాజశేఖర్, సునంద, అక్షిత, మహేందర్, స్వప్న, శంకర్, తదితరులు ఉన్నారు.

నిర్మల్‌రూరల్: మండలంలో 20 గ్రామ పంచాయతీలుండగా.. ఎనిమిది గ్రామపంచాయతీలు పలు విభాగాల్లో అవార్డులకు ఎంపికయ్యాయి. జిల్లా కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో చిట్యాల, రత్నాపూర్‌కాండ్లీ, కొండాపూర్, అక్కాపూర్, కౌట్లకే, న్యూముజిగి, నీలాయిపేట్ సర్పంచ్‌లకు ఎంపీపీ రామేశ్వర్‌రెడ్డి ప్రశంసాపత్రాలను అందజేశారు. ఎంపీడీవో సాయిరాం పాల్గొన్నారు.

భైంసారూరల్: మండలంలో నాలుగు పంచాయతీలు అవార్డులకు ఎంపికైనట్లు ఎంపీడీఓ గోపాలకృష్ణారెడ్డి తెలిపారు. వాటోలి, ఖథ్‌గాం, పేండ్‌పెల్లి, ఎగ్గాం పంచాయతీల సర్పంచ్‌లు, కార్యదర్శులకు ప్రశంసపత్రాలను ఎంపీడీఓ అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ కల్పన, డీఎల్‌పీఓ శివకృష్ణ, తదితరులు ఉన్నారు.

'కార్యకర్తలు కేసులకు భయపడొద్దు'



మాట్లాడుతున్న రావుల రాంనాథ్

నర్సాపూర్(జి): నిరుద్యోగులకు మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి భేషరతుగా క్షమాపణ చెప్పాలని బీజేపీ రాష్ట్ర నాయకులు పెద్దపల్లి జిల్లా ఇన్‌చార్జి రావుల రాంనాథ్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని బీజేపీ పార్టీ కార్యాలయంలో మాట్లాడారు. బీజేపీ, ఏబీవీపీ కార్యకర్తలను అక్రమంగా అరెస్ట్ చేసి కేసులు బనాయించడం సరికాదన్నారు. కార్యకర్తలు కేసులకు భయపడవద్దని సూచించారు. రాబోయే రోజుల్లో బీజేపీ అధికారంలోకి వస్తుందని, అప్పుడు తప్పుడు కేసులు ఎత్తివేస్తామన్నారు. ఆయన వెంట బీజేపీ మండల అధ్యక్షుడు అర్జున్ ఠాకూర్, జిల్లా కార్యదర్శి మిట్టపల్లి రాజేందర్, మండల ప్రధాన కార్యదర్శి బొల్లి శేఖర్, బీజేవైఎం మండల అధ్యక్షుడు చిన్నోళ్ల ప్రశాంత్, ఉపాధ్యక్షుడు దేవేందర్, సీనియర్ నాయకులు బర్కుంట నరేందర్ ఉన్నారు.

కాంగ్రెస్ నాయకుల నిరసన దీక్ష

భైంసాటౌన్: సూరత్ కోర్టు రాహుల్‌గాంధీకి రెండేళ్ల జైలుశిక్ష విధించడాన్ని నిరసిస్తూ పట్టణంలోని కాంగ్రెస్ కార్యాలయంలో శుక్రవారం నిరసన దీక్ష చేపట్టారు. కార్యాలయంలో పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి నోటికి నల్ల రిబ్బన్లు కట్టుకొని నిరసన తెలిపారు. ప్రజల పక్షాన నిలిచిన కాంగ్రెస్‌ను వేధించేందుకు కేంద్రం ఇలాంటి కుట్రలకు తెరలేపిందన్నారు. నిరసన కార్యక్రమంలో నాయకులు ఆనంద్ రావుపటేల్, తదితరులు ఉన్నారు.

కడెంలో..

కడెం: కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీకి జైలుశిక్ష విధించడంపై కాంగ్రెస్ నాయకులు శుక్రవారం మండల కేంద్రంలోని గాంధీ విగ్రహం ఎదుట నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ప్రశ్నించే గొంతుకలపై బీజేపీ ప్రభుత్వం అక్రమ కేసులు పెట్టడం సరికాదన్నారు. ప్రతిపక్షాలపై ఈడీ, సీబీఐ దాడులు చేయించడం సిగ్గుచేటని కాంగ్రెస్ నాయకుడు పొద్దుటూరి సతీశ్‌రెడ్డి అన్నారు. కార్యక్రమంలో రహీం, భూమన్న, సత్యంచారి, శ్రీనివాస్, బ్రహ్మాచారి, అశోక్, సురేశ్, తదితరులు ఉన్నారు.

పెండింగ్ బిల్లులు చెల్లించాలి

నిర్మల్‌రూరల్: ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీయూటీఎఫ్) జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎ.లక్ష్మీప్రసాద్ రెడ్డి, తోడిశెట్టి రవికాంత్ ఓ ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సప్లిమెంటరీ వేతనాలు, ఎయిడెడ్ ఉపాధ్యాయుల వేతనాలు, జీపీఎఫ్ లోన్లు, పాక్షిక ఉపసంహరణలు, గ్రూప్ ఇన్సూరెన్స్ లోన్లు, మెడికల్ బిల్లులు, సరెండర్ బిల్లులు, పీఆర్సీ బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. ఉపాధ్యాయుల వేతనాలు ప్రతి నెల ఒకటిన చెల్లించాలని కోరారు.

మున్నూరుకాపులు రాణించాలి

నిర్మల్‌చైన్‌గేట్: మున్నూరుకాపులు ఆర్థిక, రాజకీయ, సామాజిక రంగాల్లో రాణించాలని మున్నూరుకాపు జర్నలిస్టు ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు కొత్త లక్ష్మణ్‌పటేల్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని టీఎన్జీవో సంఘ భవనంలో తెలంగాణ మున్నూరుకాపు జర్నలిస్టు ఫోరం జిల్లా అధ్యక్షుడు గుమ్ముల అశోక్, మున్సిపల్ చైర్మన్ గండ్రత్ ఈశ్వర్‌తో కలిసి డైరీ ఆవిష్కరించారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పుసాల పోశెట్టి, నర్సయ్య, మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు దాదే వెంకట్ పటేల్, ద్యావరశెట్టి మధు, గాండ్ల రాజశేఖర్, నాగరాజు, రాజు తదితరులు పాల్గొన్నారు.

వైద్యసిబ్బంది సర్వే

లక్ష్మణచాంద: క్షయ నివారణ దినోత్సవం పురస్కరించుకొని మండల కేంద్రంలో వైద్యసిబ్బంది ఫైలేరియాపై సర్వే నిర్వహించారు. శుక్రవారం లక్ష్మణచాంద పీహెచ్‌సీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఇంటింటికీ తిరుగుతూ క్షయ లక్షణాలు వివరించారు. వైద్యుడు శ్రీకాంత్, శివక్రిష్ణ పాల్గొన్నారు.

బహుళ అంతస్తుల్లో.. లగ్జరీ అపార్ట్‌మెంట్



రక్ష హోమ్స్ అపార్ట్‌మెంట్స్

పాతమంచిర్యాల: పట్టణంలోని శ్రీనివాసగార్డెన్ వద్ద రక్ష హోమ్స్ పేరుతో అన్ని సౌకర్యాలతో బహుళ అంతస్తుల్లో నిర్మించిన గేటెడ్ కమ్యూనిటీ లగ్జరీ అపార్ట్‌మెంట్స్‌లో మూడు పడకల గదులు పలువురిని ఆకట్టుకుంటున్నాయి. ఈ సందర్భంగా రక్ష హోమ్స్ ఎండీ కైలాస్ శ్రీనివాస్ మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలో మొదటిసారి గేటెడ్ కమ్యూనిటీ అపార్ట్‌మెంట్‌ను కాలుష్య రహితంగా, పచ్చదనం ఉట్టిపడేలా నిర్మించామన్నారు. కార్పొరేట్ స్థాయిలో ఆధునిక హంగులతో చిన్న పిల్లలకు ఆటస్థలం, పార్కు, స్విమ్మింగ్‌పూల్, క్లబ్ హౌజ్‌తోపాటు పురుషులు, మహిళలకు ప్రత్యేక జిమ్, కాన్ఫరెన్స్ హాలు నిర్మించినట్లు తెలిపారు. 24 గంటల జనరేటర్ సౌకర్యం, అపార్ట్‌మెంట్ చుట్టూ సోలార్ ఫెన్సింగ్, కంపౌండ్‌వాల్, సీసీ కెమెరాలు అమర్చామని అన్నారు. మై గేట్ యాప్, విశాలమైన పార్కింగ్, ప్రకృతి రమణీయంగా నిర్మించామన్నారు. ఈస్ట్, వెస్ట్ ఫేసింగ్ 1600 చదరపు అడుగుల ప్లాట్లు కస్టమర్లకు సరసమైన ధరల్లో లభిస్తాయన్నారు. క్లియర్ టైటిల్ స్థలంలో నిర్మించిన ప్లాట్ల కొనుగోలుకు అన్ని ప్రముఖ బ్యాంకుల నుంచి లోన్లు లభిస్తాయన్నారు.

బాధితుడికి అందుతున్న సాయం

ఖానాపూర్: మండలంలోని బీర్నంది పంచాయతీ పరిధి రంగపేట గ్రామానికి చెందిన పొలాస రవి అనారోగ్యంతో బాధపడుతున్న విషయమై 'దాతలు సాయం అందించరూ' అనే శీర్షికన ఈనెల 20న సాక్షిలో ప్రచురితమైన కథనానికి దాతలు స్పందిస్తున్నారు. శుక్రవారం జైజవాన్ జైకిసాన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బాధిత కుటుంబానికి రూ.5 వేలు అందజేశారు. ఆదిలాబాద్‌కు చెందిన గొల్లపల్లి రమాకాంత్ అనే ఎన్ఆర్ఐ రూ. 5 వేలు ఫోన్ పే ద్వారా పంపారు. గ్రామానికి చెందిన బీజేపీ మండల ఉపాధ్యక్షులు ఎనగందుల రవి, రూ.వెయ్యి, గ్రామ నేతకాని సంఘం రూ.వెయ్యి అందాయని కుటుంబసభ్యులు తెలిపారు. చికిత్సకు రూ.రెండు లక్షలు అవసరం కాగా రూ.లక్షా పదివేలు సమకూరినట్లు కుటుంబసభ్యులు తెలిపారు. సభ్యులు బొడకుంటి శ్రీనివాస్, బొడకుంటి నరేశ్, వంశీ ఉన్నారు.

నేటి నుంచి ప్రతిష్ఠాపనోత్సవం

భైంసాటౌన్: పట్టణంలోని సుద్దవాగు శివాలయంలో ఈనెల 25, 26, 27 తేదీల్లో గణపతి, నాగదేవత, పార్వతిదేవి విగ్రహాల ప్రతిష్ఠాపనోత్సవాలు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు ఓ ప్రకటనలో తెలిపారు.

నేటి మహాధర్నా విజయవంతం చేయండి



భైంసాలో మాట్లాడుతున్న బీజేపీ నాయకులు

భైంసాటౌన్: టీఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజీ వ్యవహారంలో నిరుద్యోగులకు న్యాయం చేకూర్చాలనే డిమాండ్‌తో ఈనెల 25న హైదరాబాద్‌లో చేపట్టే మహాధర్నాను విజయవంతం చేయాలని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు తాలోడ్ శ్రీనివాస్, నాయకులు పిలుపునిచ్చారు. శుక్రవారం భైంసాలో ఆయన మాట్లాడుతూ హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద ఉదయం 10 గంటలకు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ ఆధ్వర్యంలో మహాధర్నా ఉంటుందని.. కార్యకర్తలు తరలిరావాలని కోరారు. పట్టణాధ్యక్షుడు మల్లేశ్వర్, అసెంబ్లీ కన్వీనర్ తాడేవార్ సాయినాథ్, పోశెట్టి, సచిన్, నాగనాథ్ ఉన్నారు.

ఖానాపూర్: పేపర్ లీకేజీ ఘటనపై ప్రభుత్వం సిట్టింగ్ జడ్జితో విచారణ చేయించాలని బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ పడాల రాజశేఖర్ డిమాండ్ చేశారు. శుక్రవారం పట్టణంలోని విశ్రాంతి భవనంలో విలేకరులతో మాట్లాడారు. శనివారం హైదరాబాద్‌లో నిర్వహించే మహాధర్నాను విజయవంతం చేయాలని కోరారు. టేకు ప్రకాశ్, సుధాకర్, లక్ష్మణ్, శ్రీధర్, ఉపేందర్, తిరుమలగిరి, శ్రావణ్, కీర్తి మనోజ్, స్వామి, రాజేశ్వర్, నరేంద్రనాథ్, ప్రశాంత్, సాయికిరణ్ తదితరులు ఉన్నారు.

లోకేశ్వరం: హైదరాబాద్‌లో బీజేపీ తలపెట్టిన మహాధర్నాను విజయవంతం చేయాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు సంటేన్నోల్ల గంగాధర్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని లక్ష్మీ కల్యాణ మండపంలో బీజేపీ కార్యకర్తలతో మాట్లాడారు. నాయకులు రమేశ్, రాజు, కిషన్, ప్రసాద్ ఉన్నారు.

'బీజేపీ ప్రభుత్వాన్ని గద్దె దించాలి'



ఖానాపూర్: తర్లపాడ్‌లో మాట్లాడుతున్న వీరయ్య

కడెం: ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న బీజేపీ ప్రభుత్వాన్ని గద్దె దించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఎస్.వీరయ్య అన్నారు. జన చైతన్య యాత్రలో భాగంగా శుక్రవారం మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి మాట్లాడారు. సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు జయలక్ష్మి, అడివయ్య, నూతన్‌కుమార్, తిరుపతి, సురేశ్, తదితరులు ఉన్నారు.

ఖానాపూర్: ఇల్లు లేని నిరుపేదలకు ఇల్లు నిర్మించుకునేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రూ.15 లక్షలు ఇవ్వాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు, జనచైతన్య యాత్ర రథసారథి ఎస్.వీరయ్య అన్నారు. మండలంలోని తర్లపాడ్‌లో గ్రామస్తులతో మాట్లాడారు. ఇంటి స్థలం ఉన్న వారికి కేంద్రం రూ.10లక్షలు, రాష్ట్రం రూ.5 లక్షలు ఇవ్వాలని కోరారు. అంతకముందు గ్రామానికి వచ్చిన యాత్రకు గ్రామస్తులు స్వాగతం పలికారు. జయలక్ష్మి, ఆశయ్య, సైకిలాబ్, జగదీశ్, వెంకటేశ్, వెంకటేశ్వర్లు, సభ్యులు నూతన్, సురేశ్ ఉన్నారు.

దస్తురాబాద్: జనచైతన్య యాత్రను పోలీసులు జిల్లా కేంద్రంలో అడ్డుకోవడం సరికాదని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వీరయ్య ఆరోపించారు. శుక్రవారం మండలంలోని బుట్టాపూర్ గ్రామానికి జనచైతన్య యాత్ర చేరుకుంది. కార్యక్రమంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు జయలక్ష్మి, కార్యవర్గ సభ్యులు ఎస్‌ఎన్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి సురేశ్, సభ్యులు నూతన్‌కుమార్, తిరుపతి, అరవింద్, శంభు, గంగామణి పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

మూగజీవాలను సంరక్షించాలి

భైంసారూరల్: మూగజీవాలను ప్రతి ఒక్కరూ సంరక్షించాలని మహేశ్వర మహాపిరమిడ్ ట్రస్ట్ చైర్మన్ లక్ష్మి అన్నారు. శుక్రవారం మండలంలోని కామోల్ గ్రామంలో మహేశ్వర మహాపిరమిడ్ ట్రస్ట్ హైదరాబాద్ ఆధ్వర్యంలో మూగజీవాల సంరక్షణకు ర్యాలీ నిర్వహించారు. శాఖాహారంతో కలిగే ప్రయోజనాలను గ్రామస్తులకు వివరించారు.

అంగన్‌వాడీలో కిచెన్ గార్డెన్

లక్ష్మణచాంద: మండలంలోని పొట్టపెల్లి(కే) అంగన్‌వాడీ కేంద్రం ఆవరణలో కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేశారు. శుక్రవారం గార్డెన్‌లో కూరగాయలు, ఆకుకూరల విత్తనాలను ఉపాధి కూలీలు నాటారు. టీచర్ సునీత, ఎఫ్ఏ శ్రీనివాస్ పాల్గొన్నారు.

పాకాలకు సన్మానం

నిర్మల్‌టౌన్: జిల్లా కేంద్రంలోని తన నివాసంలో శుక్రవారం పారిశ్రామికవేత్త అల్లోల మురళీధర్‌రెడ్డిని.. నిర్మల్ జిల్లా హాకీ అసోసియేషన్ అధ్యక్షుడు పాకాల రాంచందర్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పాకాల పుట్టినరోజును పురస్కరించుకొని మురళీధర్‌రెడ్డి దంపతులు ఆయనను సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. హరిహర క్షేత్ర ఆలయ గురుస్వామి నవయుగ మూర్తి, ఆత్మ చైర్మన్ గంగారెడ్డి, కిషన్, మహేశ్‌రెడ్డి, దశరథ్ ఉన్నారు.

నర్సరీ పరిశీలన

ముధోల్: మండలంలోని చించాల గ్రామంలో నర్సరీ, వైకుంఠధామాన్ని శుక్రవారం ప్రత్యేకాధికారి అంబాజీ పరిశీలించారు. పంచాయతీ కార్యదర్శి గైర్హాజరవడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిబ్బందికి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ సంగీత, ఏపీవో శిరీష ఉన్నారు.

ఎమ్మెల్యేకు వినతి

దస్తురాబాద్: తమ సమస్యలు పరిష్కరించాలని ఇందిరా క్రాంతి పథకం కింద గ్రామాల్లో సేవలు అందిస్తున్న వీవోఏలు శుక్రవారం మండల కేంద్రానికి వచ్చిన ఎమ్మెల్యే రేఖానాయక్‌కు వినతిపత్రం అందించారు. వీవోఏల మండలాధ్యక్షుడు జాదవ్ రమేశ్, వీవోఏలు అంజన్న, బలరాం, కవిత, శైలజ, సురేశ్, శ్రావణి, కిషన్, జంగు ఉన్నారు.

పరీక్షప్యాడ్లు పంపిణీ

తానూరు: మండలంలోని ఎల్వి జిల్లా పరిషత్ పాఠశాలలో 40 మంది పదో తరగతి విద్యార్థులకు శుక్రవారం ఎల్వి యూత్ సభ్యులు పరీక్షలప్యాడ్లు, పెన్నులు పంపిణీ చేశారు. ప్రధానోపాధ్యాయుడు భూమన్నయాదవ్, యూత్ సభ్యులు కనకయ్య, సూర్యకాంత్, ఉపాధ్యాయులు మాధవ్‌రావ్, సుదర్శన్, రమేశ్, ధర్మాజీ, సుజాతదేవి, గంగారాణి పాల్గొన్నారు.

భైంసాటౌన్: పట్టణంలోని పిప్రి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో 40 మంది విద్యార్థులకు శుక్రవారం తూమోల్ల ముత్తన్న సేవా సమితి ఆధ్వర్యంలో పరీక్ష ప్యాడ్లు అందజేశారు. పరీక్ష ప్యాడ్లతోపాటు పాఠశాలలో పని చేస్తున్న ఇద్దరు విద్యావలంటీర్లకు నెల వేతనం రూ.5వేల చొప్పున రూ.పదివేలు అందించారు. తూమోల్ల దత్తాత్రి, కౌన్సిలర్ చందులాల్, ఎస్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగభూషన్, హెచ్ఎం శ్రీనివాస్, ఉపాధ్యాయులు ఉన్నారు.

క్షయపై అవగాహన ర్యాలీ

భైంసాటౌన్: పట్టణంలోని ఏరియాస్పత్రిలో శుక్రవారం ప్రపంచ క్షయ నివారణ దినోత్సవం నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థులతో కలిసి పట్టణంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఏరియాస్పత్రి సూపరింటెండెంట్ కాశీనాథ్, దామోదర్‌రెడ్డి, టీబీ యూనిట్ సిబ్బంది ఉన్నారు.

లోకేశ్వరం: క్షయ వ్యాధి నిర్మూలనకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఎంఎల్‌హెచ్‌పీ అరుణ అన్నారు. క్షయ వ్యాధి నివారణ దినోత్సవం సందర్భంగా శుక్రవారం మండలంలోని పుస్పూర్, లోకేశ్వరం గ్రామాల్లో ర్యాలీ నిర్వహించి అవగాహన కల్పించారు. వారి వెంట ఆరోగ్య కార్యకర్తలు మహేశ్, మీనా, దీప, కమల, అంగన్‌వాడీ టీచర్లు ఉన్నారు.

వైకుంఠధామం పనులు పరిశీలన

నిర్మల్‌టౌన్: జిల్లా కేంద్రంలో శివాజీచౌక్‌లోని వైకుంఠధామం వద్ద జరుగుతున్న అభివృద్ధి పనులను శుక్రవారం మున్సిపల్ చైర్మన్ గండత్ ఈశ్వర్ పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సుమారు 12 నుంచి 16 వార్డుల ప్రజలు ఇక్కడ దహన సంస్కారాలు నిర్వహిస్తారని పేర్కొన్నారు. మిగిలిన నిర్మాణ పనులు శనివారం నుంచి కొనసాగుతాయన్నారు. వారి వెంట మహాలక్ష్మి ఆలయ చైర్మన్ కొడుకుల గంగాధర్, కౌన్సిలర్ లక్కాకుల నరహరి, మాజీ కౌన్సిలర్ పతికే శ్రీనివాస్, తదితరులు ఉన్నారు. జిల్లా కేంద్రంలోని మంజులాపూర్‌లో మున్సిపల్ చైర్మన్ గండ్రత్ ఈశ్వర్ కాలినడకన తిరుగుతూ రోడ్లు, డ్రెయినేజీలను పరిశీలించారు. కౌన్సిలర్, కాలనీవాసులు ఉన్నారు.

నిందితులను శిక్షించాలి

నిర్మల్‌చైన్‌గేట్: ఆసిఫాబాద్ జిల్లా కెరమెరి మండలానికి చెందిన ఆదివాసీ మహిళా జుగ్నక్ రేణుకను ప్రేమ పేరుతో మోసం చేసి హత్య చేసిన వారిపై పూర్తిస్థాయి విచారణ జరిపి నిందితులను కఠినంగా శిక్షించాలని తుడుందెబ్బ నాయకులు అన్నారు. ఈ మేరకు తుడుందెబ్బ ఆధ్వర్యంలో శుక్రవారం కలెక్టరేట్‌లో వినతిపత్రం అందజేశారు. వారం రోజుల్లో న్యాయం చేయకుంటే ఉమ్మడి జిల్లా తుడుందెబ్బ ఆధ్వర్యంలో నిర్మల్ కలెక్టరేట్ ముట్టడిస్తామన్నారు.

పోషణ్ పక్వాడపై అవగాహన

నర్సాపూర్(జి): పోషణ్ పక్వాడలో భాగంగా మండలంలోని నందన్ గ్రామ అంగన్వాడీ కేంద్రంలో పోషకాహారంపై అవగాహన కల్పించారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రజనీదేవి, అంగన్‌వాడీ టీచర్ హైమావతి, ఉపాధ్యాయులు శ్రీనివాస్, వీవీలు లత, కావ్య, కార్యదర్శి వెంకటేశ్ పాల్గొన్నారు.

తానూరు: మండలంలోని ఎల్వి ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం పోషణ్ పక్వాడపై ఐసీడీఎస్ ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు సులోచన, లక్ష్మి, ప్రధానోపాధ్యాయులు లక్ష్మీకాంత్, ,ఉపాధ్యాయులు సుధాకర్, గీత, హరీశ్ ఉన్నారు.

చెక్కులు పంపిణీ

నిర్మల్‌టౌన్: జిల్లా కేంద్రంలోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి పలువురు లబ్ధిదారులకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎఫ్ఎస్‌సీఎస్ చైర్మన్ రాజేందర్, మేడారం ప్రదీప్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.